విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 29 డిసెంబరు 2024 8 పేజీలు

బహిరంగ సిట్టింగులు

- ఖాళీ స్థలాలు మద్యపాన కేంద్రాలు
- రోడ్లు, కూడళ్ళలో మందుబాబుల హల్‌చల్
- మహిళలు, విద్యార్థినుల భయాందోళనలు
- పల్లెల్లో యథేచ్ఛగా బెల్ట్ షాపులు
- అధికారుల పర్యవేక్షణ కరువు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రహదారులు, ఖాళీ స్థలాలు, గ్రామాల ప్రధాన కూడళ్ళలో పగలు, రాత్రి అన్న తేడా లేకుండా మందు బాబుల సిట్టింగులతో సందడిగా మారుతున్నాయి. ఆ పరిసరాల వైపు పురుషులు కూడా వెళ్లేందుకు భయపడుతుంటారంటే మందుబాబుల హల్‌చల్ ఏ స్థాయిలో ఉంటుందో తెలుసుకోవచ్చు. కొయ్యల గూడెం మండలంలోని అన్ని గ్రామాలలో మద్యం ఏరులై పారుతోంది. మండలంలో 5 మద్యం దుకాణాలు ఉన్నాయి. మద్యం దుకాణాలు నిర్వ హించే యజమానులు మాత్రం గ్రామీణ ప్రాంతా లలో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహించే వారికి సహకరిస్తూ,అత్యధికంగా మద్యం బాటిళ్లను సరఫరా చేస్తున్నారు.

సామాజిక సమస్యగా మద్యపానం

గత వైసీపీ ప్రభుత్వంలో విడతల వారి మద్యపాన నిషేధం పేరుతో తీసుకువచ్చిన మద్యం పాలసీతో గతంలో రహస్యంగా సాగిన మద్యపానం నేడు రోడ్డెక్కింది. అప్పటి ప్రభు త్వంలో ప్రారంభమైన బహిరంగ మద్యపాన అరాచకం కూటమి ప్రభుత్వంలోనూ కొన సాగుతోంది. ప్రభుత్వ మద్యం దుకాణాలలో పర్మిట్ రూములను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. మళ్లీ కూటమి ప్రభు త్వంలో మొదలైన బహిరంగ మద్యపానం నేడు అతిపెద్ద సామాజిక సమస్యగా రూపు దాల్చింది.

విచ్చలవిడిగా సిట్టింగ్‌లు

2019కి ముందు వరకు మద్యం దుకాణాలు ప్రైవేటు యాజమాన్యాల కింద ఉండేవి. అప్పట్లో మందు బాబులకు షాపు నిర్వాహకులే పర్మిట్ రూములను ఏర్పాటు చేసేవారు. ఈ కారణంగా వారంతా ఆ షాపులోనే మద్యం సేవించి ఇళ్లకు వెళ్లేవారు. వైసీపీ ▶మిగతా 2లో..

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- రూ. 1674 కోట్లు బకాయిలు చెల్లింపు
- కోటి ఐదు లక్షల రూపాయల చెక్కుల పంపిణీ
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర - రాజానగరం : గత ప్రభుత్వంలో ప్రతి ఒక్కర్ని విమర్శలతో సరిపెట్టుకుంటే ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని జనసేన పార్టీ పిఏసి చైర్మెన్, రాష్ట్ర పౌరసర ఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు తీసుకుని మృతి చెందిన కుటుంబ సభ్యులకు చెక్కులు పంపిణీ ఏర్పాటు చేశారు.తూర్పుగోదావరి జిల్లాలోని మండల కేంద్రమైన రాజానగరంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మనోహర్ నాదెండ్ల మాట్లాడుతూ గత ప్రభుత్వం కౌలు రైతులకు రూ:1674 కోట్లు బకాయిలు చెల్లించకపోతే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్దిరోజుల్లో రైతుల బకాయిలు చెల్లించడం జరగిందన్నారు.తూర్పుగోదావరి ▶మిగతా 2లో..

31న పెన్షన్ల పంపిణీ

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పించను జనవరి నెల చెల్లింపులు జనవరి 1 వ తేదీ నూతన ఆంగ్ల సంవత్సరం తొలిరోజు కావడం వలన రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిసెంబర్ 31 వ తేదీ మంగళవారం ఉదయం గం.6 నుంచి పెన్షన్ పంపిణీ ప్రారంభ మవుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు.డిసెంబర్ 31 వ తేదీన ఏదైనా కారణం చేత పించను తీసుకోని వారికి జనవరి 2 తేదీన పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. శనివారం జనవరి నెల పెన్షన్ల పంపిణీ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో జనవరి ▶మిగతా 2లో..

పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన 16వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టంచేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించా లని ఆదేశించారు. సింగిల్ విండో పోర్టల్‌లో సెప్టెంబర్ 13 నుండి డిసెంబర్ 26 వరకు పారిశ్రామికవేత్తల నుండి 129 దరఖాస్తులను స్వీక రించగా, వాటిలో 126 దరఖాస్తులను ఆమోదించి నట్టు తెలిపారు. మిగతా దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత సమయంలో ఆమోదించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు పీఎంఈజీపి పథకం ద్వారా రుణాల మంజూరుకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి 43 యూనిట్లు లక్ష్యం కాగా 211 దరఖాస్తులను స్వీకరించినట్టు తెలిపారు. వంద దరఖాస్తులను బ్యాంకులు ఆమోదించగా 53 ఇప్పటికే గ్రౌండింగ్ చేయడం జరిగిందని, అన్ని గ్రౌండ్ అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటుకు అనువైన భూమిని గుర్తించాలని, ఆ విధంగా పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు పారిశ్రామికవేత్తలతో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని జిల్లా సేఫ్టీ కమిటీ అధికారులను ఆదేశించారు. యలమంచిలి మండలం మేడపర్రు వద్ద కోకోనట్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన అనుమతులకు సహాయం అందించాలని ▶మిగతా 2లో

బకాయిదారులపై చర్యలు చేపట్టండి

రెవెన్యూ వసూలుపై నిర్లక్ష్యం వద్దు

కమిషనర్ భావన

విశాలాంధ్ర - కాకినాడ : నగరపాలక సంస్థకు వివిధ రూపాల్లో చెల్లించాల్సిన పన్ను బకాయిదారులపై తక్షణమే చర్యలు చేపట్టాలని నగర పాలక సంస్థ కమిష నర్ భావన రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశిం చారు. నగర అభివృద్ధికి దోహదపడే పన్నుల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వద్దని సూచించారు. పన్నుల వసూళ్లపై శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఎంత ▶మిగతా 2లో..

లే అవుట్‌లలో మౌలిక సదుపాయాలు

విశాలాంధ్ర-కొవ్వూరు: ప్రభుత్వ లేఅవుట్‌లలో మౌలిక సదుపాయాలు కల్పించేం దుకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశిం చారు. శనివారం కొవ్వూరు స్పెక్ లేఅవుట్‌లో ప్రభుత్వం పంపిణి చేసిన ఇండ్ల స్థలాలలో గృహ నిర్మాణ పనులు చేపట్టడం, లే అవుట్ లో మౌలిక సదుపాయాల పై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గృహ నిర్మాణాల కోసం అందచేస్తున్న ఆర్థిక చేయూత నివ్వడంతో పాటు స్వయం సహాయక సంఘాల మహిళలు అదనపు ఋణ సౌకర్యం కల్పించడం జరుగుతోందని అన్నారు. ఆ మేరకు బ్యాంకర్లతో మాట్లాడినట్టు తెలిపారు. ప్రభుత్వ లే అవుట్‌లో నీటి వసతి, రహదారులు, శానిటేషన్ నిర్వహణ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మునిసిపల్ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు .కలెక్టరు వెంట ఆర్డీవో రాణి సుస్మిత, హౌసింగ్ ఇన్చార్జి పిడి, కే ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటి కలెక్టరు ఎస్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతగల పత్రిక విశాలాంధ్ర

ఎమ్మెల్యే చిన్న రాజప్ప

విశాలాంధ్ర - సామర్లకోట : 2025 సంవత్సర విశాలాంధ్ర దినపత్రిక మల్టీకాలర్ క్యాలెండర్‌ను పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప శనివారం ఆవిష్కరించారు. గత ఏడు దశాబ్దాలుగా నిబద్ధత, నిజాయితీతో ప్రజా సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తున్న పత్రిక విశాలాంధ్ర దినపత్రిక అని ▶మిగతా 2లో

ఉండి నూతన ప్రెస్‌క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా కృష్ణమోహన్, జోషి

విశాలాంధ్ర - ఉండి : విలేకరుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు ఉండి నూతన ప్రెస్‌క్లబ్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణమోహన్, చిట్టూరి జోషి అన్నారు. విలేక

రుల సమావేశం స్థానిక మార్కెట్ యార్డులో గెద్ద అప్పారావు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుండి కృష్ణమోహన్, కార్యదర్శిగా చిట్టూరి జోషి, ఉపాధ్యక్షులుగా కైలా రాజు, సహాయ కార్యదర్శిగా గజ్జల కేశవ, కోశాధికారిగా బొండాడ సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా తాళం హను మంతరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా గెద్ద అప్పారావు, రత్నరాజు, చోడవరపు బంగార్రావు, శేషాపు మణికంఠ, ఈతకోట రాజు తదితరులు పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీల్లో అపరంజితకు ప్రథమ స్థానం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని, గ్రంధి వెంకటేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల భీమవరంలో వినియోగదారుల హక్కులపై నిర్వహించిన జిల్లా స్థాయి వక్తృత్వపు పోటీల్లో గణప

వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫైనల్ బికం చదువుతున్న ఎం.అపరంజిత ప్రథమ స్థానం సాధించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి శనివారం తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థి నికి కలెక్టర్ కార్యాలయంలో రూ. 3 వేలు నగదు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. నిర్మల కుమారి, వైస్ ప్రిన్సిపల్ పి. మధురాజు, డాక్టర్ సిహెచ్ చైతన్య, డాక్టర్ టి అక్కిరాజు, డాక్టర్ కె. స్వరూప రాణి, గణేష్ కుమార్, ఎన్ వి ఎన్ వి శ్రీనివాసరావు, డాక్టర్ జి. వెంకటరావు, డాక్టర్ జి. వెంకటరమణ,డాక్టర్ పర్వీన్, మోహిన్ అన్సారి, బి. రాణి దుర్గ, పి.బాల మణికంఠ, ఎస్. వెంకన్న బాబు, అంకంరెడ్డి స్వాతి, విద్యార్థినిని అభినందించారు.

పొరుగు సేవల విధానంలో మైక్రో ఇరిగేషన్ ఇంజనీరు పోస్టు భర్తీ

విశాలాంధ్ర-ఏలూరు : పొరుగు సేవలు విధానంలో మైక్రో ఇరిగేషన్ ఇంజనీరు పోస్టు భర్తీ కోసం ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తూర్పు గోదావరి జిల్లా ఏ.పి.ఎం.ఐ.పి., పథక సంచాలకులు/ జిల్లా సూక్ష్మ సేద్య అధికారి ఎ. దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. సదరు పోస్టుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య పథకం (ఏ.పి.యమ్.ఐ.పి), తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఖాళీగా వున్న మైక్రో ఇరిగేషన్ ఇంజనీరు పోస్టును పొరుగుసేవలు (అవుట్ సోర్సింగ్- ఎ.పి.సి.ఓ.యస్) ద్వారా భర్తీ చేసేందుకు బి.టెక్ (అగ్రికల్చర్ ఇంజనీరింగ్) విద్యార్హత కలిగిన అభ్యర్ధుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్ధులు వారి దరఖాస్తుతో పాటు యస్.యస్.సి, ఇతర విద్యార్హతలు మార్కుల జాబితా, కులధృవీకరణ పత్రములను విధిగా జతపరచి, ఈ కార్యాలయ ఇ-మెయిల్ apmiprecruitment@gmail.comకు జనవరి 18వ తేదీ సాయంత్రం గం. 5లోపు పంపాలని తెలియజేశారు. 22వతేదీ ఉదయం గం.10.30లకు వైటిసి భవనం,రూరల్ తహసిల్దార్ కార్యాలయం ప్రక్కన,బొమ్మూరు నందు గల ఎపిఎమ్ఐపి కార్యాలయం వద్ద జరుగు మౌఖిక పరీక్షకు అన్ని ధృవ పత్రములతో, ఒక ప్రతి నకలుతో హాజరు కావలెనని తెలియ చేశారు. ఇతర వివరములకు సెల్ నెంబరు 7995087141 ను కార్యాలయ పని వేళల్లో సంప్రదించాలని తెలియచేసారు.

సంక్షేమఫలాలు (1వ పేజీ తరువాయి)

జిల్లాలో రూ:600 కోట్లు ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాలకు 95 శాతం చెల్లించడం జరిగిందని చెప్పారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న సాంస్కృతిక,సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి వెన్నుముక్కగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉన్నారన్నారు. 2025 నాటికి పార్టీ మరింత బలోపేతంపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టారని, అందుకు పార్టీ నేతలు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు. గౌరవ అతిథిగా హాజరైన కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ మాట్లాడుతూ తాను, రాజానగరం ఎమ్మెల్యేగా ఉన్న బత్తుల బలరామ కృష్ణ లకు సీట్లు కేటాయించి,అవకాశాలు ఇచ్చారని చెప్పారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ ,ఎంపీ తంగెళ్ల ఉదయ్ ,ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ చేతులు మీదుగా పార్టీకి చెందిన క్యాలెండర్ ఆవిష్కరించారు. తొలుత 21 కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికీ ఐదు లక్షల చొప్పున ఒక కోటి ఐదు లక్షల రూపాయల చెక్కులను మంత్రి నాదేండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నా కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి,కాకినాడ అర్బన్ డెవలప్మెంట్(కూడా) ఛైర్మన్ తుమ్మల బాబు, జనసేన నాయకులు గంట స్వరూప, పార్టీ మండల అధ్యక్షులు వేగిశెట్టి రాజు,నియోజకవర్గ స్థాయి నాయకులు,కిమిడి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రోత్సాహం (1వ పేజీ తరువాయి)

పరిశ్రమల శాఖ అధికారులకు సూచించారు. సమావేశంలో డిఐఈపిసి మెంబర్ కన్వీనర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, జిఎస్ టి ఓ గంగాధర్ రావు, ఏపీ ఎస్ ఎఫ్ సి కె.స్వరూప రాణి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాస్ రావు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు చేపట్టండి (1వ పేజీ తరువాయి)

మేరకు పన్నులు వసూలు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. ఆస్తి, నీటిపన్ను బకాయిలు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సులలో అద్దె దుకాణాల నుంచి రావాల్సిన బకాయిలపై దృష్టి సారించాలని, బకాయిదారులకు నోటీసులు ఇవ్వడమే కాదని, మొండిబకాయిదారులపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటి పన్నుకు సంబంధించి 11వేల రెసిడెన్షియల్ హౌసెస్, ఆరు వేల నాన్ రెసిడెన్షియల్ హౌసెస్‌కు సంబంధించిన ఇంటి పన్నుల వసూలుపై దృష్టి సారించాలన్నారు. నీటి పన్ను చెల్లించని వారి ఇంటి కుళాయిలు కట్ చేయాలని తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాల్లో అద్దె చెల్లించని వారి షాపులను సీజ్ చేయాలని, రికవరీకి సంబంధించి కేసులను ఫైల్ చేయాలని పేర్కొన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వార్డు అడ్మిన్ కార్యదర్శులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. ప్రతి వారం ఈ విషయంపై సమీక్షిస్తానని పురోగతి కనిపించాలని కమిషనర్ భావన తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కె. మనోహర్, రెవెన్యూ అధికారి శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర (1వ పేజీ తరువాయి)

చినరాజప్ప పేర్కొన్నారు. 2025 మల్టీకలర్ క్యాలెండర్ను పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట మండలం అచ్చంపేట గ్రామంలో చినరాజప్ప నివాసంలో కాకినాడ, కోనసీమ జిల్లాల విశాలాంధ్ర బ్యూరో దేగల సత్య ప్రసాద్ రావు ఆధ్వర్యంలో చినరాజప్ప ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య, కౌన్సిలర్ బలుసు వాసు, టీడీపీ నాయకుడు నరాలశెట్టి సుబ్రహ్మణ్యం, శెట్టిబత్తుల దుర్గా, కోటిపల్లి శ్రీను, సామర్లకోట రిపోర్టర్ ఎలిసెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం అందరికీ స్వీట్లు అందజేశారు.

పెన్షన్ల పంపిణీ (1వ పేజీ తరువాయి)

నెలలో 2,62,228 మంది పించనుదారులకు రూ. 113.01 కోట్లు పంపిణీ చేయవలసి ఉండగా ఈనెల 31న 100 శాతం పంపిణీ చేయాలని, దానికి అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమా వేశంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.విజయ రాజు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ, కె.సుబ్బారావు జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి.నీలాద్రి పాల్గొన్నారు.

సిట్టింగులు (1వ పేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రైవేటు వైనుషాపులను రద్దుచేసి ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేసింది.దీంతో అప్పటివరకు నాలుగు గోడల మధ్య ఉండే మద్యపాన వ్యవహారం వీధుల్లోకి వచ్చి పడింది. కూటమి ప్రభుత్వం తిరిగి పాత విధానాన్ని ప్రవేశపెట్టినా బహిరంగ మద్యపానాలు మాత్రం గతంలో మాదిరిగానే కొనసాగుతున్నాయి. ఎక్కడ అంటే అక్కడ మద్యం అందుబాటులోకి రావడంతో మందుబాబులు ఎక్కడబడితే అక్కడ సిట్టింగ్ వేస్తున్నారు. దర్జాగా రహదారుల కూడళ్లలోనే మద్యం సేవిస్తున్నారు. పట్టణాల లోని దుకాణాలు, చిల్లరకొట్లు,షాపుల ముందుండే అరుగులు,ఇళ్ల మధ్యలో ఉండే ఖాళీ స్థలాలు, రహదారి మార్జిన్లు,బస్ షెల్టర్లు,దాబాలు, కిళ్ళీ షాపులు,పాఠశాల ప్రాంగణాలు, గ్రామాలలో ఉండే ముఖ్యమైన కూడళ్లను ఆక్రమించేస్తున్నారు. నలుగురు కలిసి అక్కడే కూర్చుని మద్యం సేవిస్తున్నారు. మందుబాబులు గుంపులు గుంపులుగా పోగపడే విధానం వచ్చిన తర్వాత దాన్ని ఆసరా చేసుకుని అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.

చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు

మండలంలో యదేచ్చగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు మాత్రం బెల్ట్ షాపులు నిర్వహించినా సారావిక్రయాలు జరిపినా వారిని పట్టుకొని కేసులు నమోదు చేస్తామని మాటలు చెప్పడం, తూతూ మంత్రంగా దాడులు జరపడంతో,మద్యం దుకాణాల వారు అధికారుల తనిఖీలను కూడా లెక్కచేయకుండా,గ్రామీణ ప్రాంతాలలో మద్యం దుకాణాల ఏర్పాటుకు సహకరిస్తున్నారు. మద్యం దుకాణం వద్ద బాటిల్ పై ఉన్న ధరకు విక్రయాలు కొనసాగుతున్నప్పటికీ,బెల్ట్ షాపులలో మాత్రం ఒక్కొక్క బాటిల్ కు అదనంగా రూ. 10 నుంచి 100 వరకు లాభం పొందుతూ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు.

ఇకనైనా ఎక్సైజ్ అధికారులు తక్షణం స్పందించి బహిరంగ ప్రదేశాలలో మద్యాన్ని సేవించే మందుబాబులను నియంత్రించి మహిళల, యువతుల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలి.

భూముల కొనుగోలుపై విజిలెన్స్ అధికారుల దర్యాప్తు

విశాలాంధ్ర - లింగపాలెం : అయ్యపరాజుగూడెం, కలరాయనగూడెంలో విజిలెన్స్ శాఖ అధికారులు శనివారం పర్యటించి గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు కొనుగోలు చేసిన భూములకు సంబంధించి దర్యాప్తు చేశారు.గత ప్రభుత్వ హయాంలో అయ్యప రాజుగూడెంలో ఎకరం 94 సెంట్లు భూమిని రైతుల నుంచి కొనుగోలు చేసి 59 మంది లబ్ధిదారులకు నివాస స్థలాలు కోసం ఇచ్చారు. కలరాయనగూడెంలో మూడు ఎకరాల78 సెంట్లు భూమిని రైతుల నుంచి కొనుగోలు చేసి 137 మంది లబ్ధిదారులకు ఇచ్చారు.ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన భూములకు సంబంధించి పలు విషయాలపై వీటిని విక్రయించిన రైతుల నుంచి వివరాలను సేకరించారు. విక్రయించిన ధరలు, ప్రభుత్వం నుంచి నగదు సక్రమంగా అందిందా? లేదా? అనే విషయాలను సేకరించారు. వీటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను విజిలెన్స్ శాఖ అధికారులు గోప్యంగా ఉంచారు.

రెల్లి కులస్తులను గుర్తించాలి

ఏపీ రెల్లికుల సంక్షేమ సేవాసంఘం

రాష్ట్ర అధ్యక్షులు పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర-ఏలూరు: దశాబ్దాల తరబడి అంటరానితనం, అస్పృశ్యతల కారణంగా సామాజిక వెనుకబాటుకు గురైన రెల్లి కులస్తులను గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ రెల్లికుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరంశెట్టి పూర్ణచంద్రరావు

డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్.సి. రిజర్వేషన్ ఏకసభ్య కమిషనర్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం పూర్ణచంద్రరావు మాట్లాడుతూ అనాదిగా రెల్లి కులాలు విద్య, ఉద్యోగ,ఉపాధి, రాజకీయ రంగాలలో ప్రవేశ అర్హతకు కూడా నోచుకోలేని దయనీయ స్థితిలో ఉన్నాయని వివరించారు. సఫాయి కర్మచారి వృత్తినే ప్రధాన ఉపాధిగా, మురికి కాలువలు, గుంటలు,చెత్త కుప్పలు,లెట్రిన్లు శుభ్రం చేస్తూ జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో రెల్లి కులస్థుల సేవలు ప్రజా ప్రశంసలు పొందాయని తెలిపారు. తమ సమస్యలకు న్యాయమైన పరిష్కారం లభించని పక్షంలో పోరాటలే శరణ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం నాయకులు భజంత్రీ శ్రీనివాస రావు, భౌరశెట్టి శ్రీనివాసరావు, అల్లీ సురేష్, ధనియాల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టిఐఎస్ సామర్థ్యాన్ని పెంచాలి-ఏపీటీఎఫ్

విశాలాంధ్ర -భీమవరం: ఉపాధ్యాయుల సర్వీసు వివరాలను పొందుపరిచే టిఐఎస్ (టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం) సర్వర్ సామర్థ్యాన్ని మరింత పెంచాలని ఏపీటీఎఫ్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు జి.ప్రకాశం, ప్రధాన కార్యదర్శి, బి.వి.నారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు తమ వివరాలను ఆన్లైన్ నమోదు చేయడానికి సైట్ తెరుచుకోవడంలేదన్నారు. మొబైల్ వెర్షన్ కూడా తీసుకురావాలని, నమోదు గడువు పెంచాలని వారు కోరారు.

పుస్తకాలు బహూకరణ

విశాలాంధ్ర -భీమవరం: స్థానిక శాఖా గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలను సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దాట్ల నవీన్ కుమార్ వర్మ, ఆంధ్రా బ్యాంక్ రిటైర్ డిజిఎం కొత్తపల్లి రామకృష్ణంరాజు అందచేశారు. కార్యక్రమంలో

గ్రంథాలయ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి.వి.ఎస్. చంద్రాజీ, మానవతా సేవా సంస్థ కోశాధికారి గ్రంథికుమార వెంకటేశ్వర ప్రసాద్, అల్లు శ్రీనివాస్, ఇందుకూరి శివాజీ వర్మ , అరసవల్లి మణికంఠ వెంకటేష్, గ్రంథాలయ సిబ్బంది, వి.సోమరాజు, చదువరులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయం కూల్చిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - వేలేరుపాడు : పేద, బడుగు, బలహీన, కార్మిక వర్గాలకు దేవాలయంతో సమానమైన సిపిఐ కార్యాలయంను కూల్చిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని వేలేరుపాడు సిపిఐ మండల సమితి డిమాండ్ చేసింది. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి బాడిశ రాము మాట్లాడుతూ బుట్టాయిగూడెం మండలంలో నూతనంగా నిర్మించిన సిపిఐ కార్యాలయాన్ని కూల్చడం దుర్మార్గమైన చర్య అన్నారు. దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పేదలు, కార్మికుల పక్షాన పోరాటాలు చేస్తూ ప్రజలకు భరోసానిస్తున్న సిపిఐని చూసి ఓర్వలేక కొంతమంది కావాలని ఆ చర్యకు పూనుకున్నారని అన్నారు. అధికారులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయటం సమంజసం కాదన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇష్టానుసారమైన రీతిలో వ్యవహరించారన్నారు. అనేక రోజులుగా పార్టీ కార్యాలయం నిర్మాణం జరుగుతుంటే అప్పుడు ఆపకుండా పూర్తయిన తర్వాత కూల్చడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పార్టీ కార్యాలయం కూల్చడంతో సిపిఐ భయపడేది లేదని భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు నాంది పలుకుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, బుట్టాయిగూడెం మండల కార్యదర్శి కారం దారయ్య, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్రా మధు, కరటం వెంకటేశ్వర్లు, పిట్టా వీరయ్య, సోడే ప్రసాద్, కరటం ముత్యాలు, బంధం నాగేశ్వరరావు, దుర్గారావు, పేర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయం కూల్చటం పిరికిపందల చర్య

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : బుట్టాయగూడెం మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయం కూల్చివేత వెనుక పిరికిపందల హస్తం ఉందని, ఇటువంటి పిరికిపందల చర్యలకు సిపిఐ అదరదు, బెదరదని, భవిష్యత్తులో ఈ దుర్మార్గ చర్యకు పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయని సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకట రమణరాజు హెచ్చరించారు. శనివారం సిపిఐ జంగారెడ్డి గూడెం మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించిన రోజున పార్టీ కార్యాలయం ప్రారంభానికి సిద్ధం చేసుకున్న తరుణంలో కొందరు దుష్టుల పన్నాగంలో రెవెన్యూ, పోలీసు అధికారులు పావులుగా మారి కష్ట జీవుల శ్రమ ఫలితంతో నిర్మించుకున్న కార్యాలయాన్ని ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా దుర్మార్గంగా కూల్చి వేశారని అన్నారు. పార్టీ కార్యాలయం కూల్చివేసామని సంబరపడుతున్న అధికారులకు, వారి వెనకున్న కొన్ని దుష్టశక్తులకు భవిష్యత్తులో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జంగారెడ్డిగూడెం మండల నాయకులు సుంకర రాధాకృష్ణ, పి.బాలకృష్ణ, లొట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర-పోలవరం: సీపీఐ కార్యాలయాన్ని కూల్చడానికి దోహదపడ్డ బుట్టాయిగూడెం తహసీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జల్లేపల్లి వెంకట నరసింహారావు డిమాండ్ చేశారు. శనివారం పోలవరం మండల సీపీఐ కార్యవర్గ సమావేశంలో తహసీల్దార్ ను సస్పెండ్ చేయాలని తీర్మానం చేసినట్లు తెలిపారు.కార్యాలయం కట్టడానికి అనుమతులు తీసుకుని గోతులు పూడ్చి కొత్త భవనం నిర్మాణం చేపట్టామని తెలిపారు. సిపిఐ వంద సంవత్సరాల పూర్తి చేసుకున్న రోజేనే సిపిఐ నూతన కార్యాలయం కూల్చివేయడం పట్ల ఆంతర్యం ఏమిటని అధికారులను ప్రశ్నించారు.కూల్చివేయడానికి సహకరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని లేకపోతే సిపిఐ తరుపున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

సీపీఐ కార్యాలయం కూల్చివేత పై సర్వత్రా విమర్శలు

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: మండలంలో నూతనంగా నిర్మించిన సీపీఐ కార్యాలయాన్ని ఇటీవల నేలకూల్చడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది అరాచకవాదులు కమ్యూనిస్టు పార్టీ ఎదుగుదలను చూసి, ఓర్వలేక స్థానిక రెవెన్యూ సిబ్బందితో కుమ్మక్కై నూతనంగా నిర్మాణం చేపట్టి, ప్రారంభోత్సవానికి సిద్ధపరిచిన సీపీఐ కార్యాలయాన్ని కూల్చివేయడం దారుణమని ప్రజలు,ఆ పార్టీ కార్యకర్తలు విమర్శిస్తున్నారు. నిర్మాణం పూర్తయ్యేంత వరకు సంబంధిత సిబ్బంది పెదవి విప్పకుండా నిర్మాణం పూర్తయిన తర్వాత రాజకీయ ఒత్తిళ్లకు లోబడి స్థానిక అధికారులు ఈ తంతు నిర్వహించారని గుసగుసలాడుతున్నారు. అంతర్గతంగా ఏమున్నా ముందస్తు సమాచారం ఇచ్చి కమ్యూనిస్టు పార్టీ చారిత్రక ఉద్యమ నేపథ్యానికి కనీస గౌరవం ఇచ్చుంటే బాగుండేదని వారు అభిప్రాయపడు తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పెత్తందారుల మనుగడకు నష్టం వాటిల్లుతుందనే దురాలోచనతో కొంతమంది రాజకీయ నాయకులు అధికారులతో కుమ్మక్కై సీపీఐ కార్యాలయాన్ని కూల్చివేశారని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.కూల్చివేత జరిగిన స్థలం 40 సంవత్సరాలుగా సీపీఐ ఆధీనంలో ఉంచుకొని అనేక పార్టీ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు పెదవి విప్పని అధికారులు,స్థానిక పాలకులు సిపిఐ శత వార్షికోత్సవాలు జరుపు కుంటున్న సమయంలో నేలకూల్చడంపై అనేక అనుమానాలను వ్యక్తం అవుతున్నాయి. ప్రశాంతంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో ఎర్రజెండా కార్యాలయాన్ని కూల్చివేసి ఉద్రిక్తత పరిస్థితులకు తావిచ్చిన సంబంధిత అధికారులను విధుల నుంచి తొలగించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నగరాభివృద్ధికి స్థాయి సంఘం కృషి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : నగరాభివృద్ధికి నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘ కమిటీ శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు సూచించారు. ఏలూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన ఐదుగురు సభ్యులకు శనివారం మేయర్ నూర్జహాన్ నియామక పత్రాలను అందజేశారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ఆశీస్సులతో ఏలూరు నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా 42వ డివిజన్ కార్పొరేటర్ అర్జీ సత్యవతి నాగేశ్వరరావు, 29వ డివిజన్ కార్పొరేటర్ ఉప్పల సుజాత సన్నీ, 25వ డివిజన్ కార్పొరేటర్ గునుపూడి శ్రీనివాసరావు,14వ డివిజన్ కార్పొరేటర్ దారపు అనుషా తేజ, 9వ డివిజన్ కార్పొరేటర్ సబ్బన శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఎన్నికైన వారికి మేయర్ చాంబర్లో పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాసనసభ్యులు బడేటి చంటి సూచనలు, సలహాలు తీసుకొని నూతన స్టాండింగ్ కమిటీ సభ్యులతో కలిసి పాలకవర్గానికి మంచి పేరు తీసుకొచ్చేలా నగర అభివృద్ధికి కృషి చేస్తామని మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. కమిషనర్ ఎ.భాను ప్రతాప్ మాట్లాడుతూ సంక్రాంతి నాటికి గుంతలు లేని ఏలూరు నగరంగా తీర్చిదిద్దుతా మన్నారు. మాజీ డిప్యూటీ మేయర్, కో-ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం మాట్లాడుతూ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య తెలుగుదేశం పార్టీలో ఉన్న కార్పొరేటర్లలో ఐదుగురు సభ్యులకు ఈ ఏడాది అవకాశం ఇచ్చారని, రెండవ దశలో మరో ఐదుగురు సభ్యులకు అవ కాశం ఇచ్చి అందరికీ న్యాయం చేస్తార న్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన స్టాండింగ్ కమిటీ సభ్యులు మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబును శాలువాకప్పి, బొకే ఇచ్చి సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పాము శామ్యూల్, తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి రెడ్డి నాగరాజు, మల్లెపు రాము తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

విశాలాంధ్ర - కుక్కునూరు: పేద వర్గాల గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు తక్షణమే ప్రభుత్వం పట్టాలివ్వాలని కుక్కునూరు మండల గిరిజన సంఘం నాయకులు వర్సా. పాపారావు కోరారు. కుక్కునూరు మండలం బెస్తగూడెంలో శనివారం జరిగిన రెవెన్యూ సదస్సులో పోడు భూములకు పట్టాలివ్వాలని కోరుతూ వినతి పత్రం అధికారులకు అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో వర్సా. నాగేశ్వరావు, పొట్ల.లక్ష్మయ్య ,చిన లక్ష్మయ్య,అర్జున్ ఉన్నారు.

CHANGE OF NAME

I PENTAPATI ANUSHA, W/o PENTAPATI TEJESWARA NAGA VENKATESWA RAO of D.No: 2-76, pentapati vari street, near veerabadra swamy temple, taderu, bhimavaram mandalam, West godavari DT, AP-pin: 534202, changing my name BANDI ANUSHA (old name) to PENTAPATI ANUSHA (NEW NAME) Hence forth Iam being called as PENTAPATI ANUSHA (New name) for all purposes.

మిర్చి రైతులను ఆదుకోండి

విశాలాంధ్ర- ముసునూరు: మిర్చి రైతులు గత నాలుగు సంవత్సరాలుగా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటూ ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఏలూరు జిల్లా రైతు సంఘం నాయకులు నిమ్మగడ్డ నరసింహం ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని వలసపల్లి, యల్లాపురం, గుడిపాడు గ్రామాలలోరైతు సంఘం నాయకులు నల్లిపురుగు ఆశించి, నాసిరకం మిర్చి నారు సాగు వలన నష్ట పోయిన మిర్చి పంటలను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ మండలంలో సుమారు వేయి ఎకరాల్లో మిర్చి పంట రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. గడచిన నాలుగైదు సంవత్సరాల్లో మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మిర్చి పంటలకు నల్లి పురుగు ఆశించి రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొనే పరిస్థితి నెలకొని ఉందన్నారు. రైతుకు ఎకరా మిర్చి పంట సాగుకు సుమారు లక్షన్నర రూపాయలు ఖర్చు అవుతుందని, అదే కౌలు రైతులకైతే మరో రూ. 30వేలు అదనంగా అవుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యానవన శాఖ అధికారులు సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని,మిర్చి పంటలకు ఆశిస్తున్న నల్లి పురుగు,తామర పురుగు సమస్యను రాష్ట్ర విపత్తుగా పరిగణించి,దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చెంగల వెంకటేశ్వరరావు, కొక్కిరపాటి ఆనంద్,ఆయా గ్రామాల స్థానిక రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లను మంజూరు చేస్తాం

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెంలో సొంత ఇల్లు లేని నిరుపేదలందరికీ స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని గృహ నిర్మాణశాఖ డీఈ బి.రంగా రావు తెలిపారు. ఈ గ్రామంలోని ఇళ్లులేని నిరుపేదలు పడుతున్న అవస్థలపై సొంత ఇంటి కల నెరవేరేనా? అంటూ విశాలాంధ్రలో ప్రచురించిన కథనంపై గృహ నిర్మాణ శాఖ అధికారులు స్పందించారు. దీనిపై

డిఇ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ స్థలాలను నివాస స్థలాల కోసం ఇచ్చారని ఈస్థలాల వ్యవహారం కోర్టుకెళ్లడంతో ఈ స్థలాలలో ఇళ్ల నిర్మాణం నిలిపివేసి నట్లు వెల్లడించారు. ఇప్పుడు కొత్తగా పేర్లు నమోదు చేస్తున్నామని స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారి పేర్లను, స్థలం లేని వారి వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేసి నిర్మాణాలు చేపడతామని అన్నారు. రైతుల నుంచి ఇళ్ల స్థలాలకు భూములు కొనుగోలు చేసిన వ్యవహారం రెవెన్యూకు సంబంధించినదని భూమి కొనుగోలుపై లోపాలు ఉంటే రెవెన్యూ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. ధర్మాజీగూడెంలో అర్హులైన వారందరికీ ఇళ్లను మంజూరు చేస్తామని వివరించారు.

ఎస్.సి. వర్గీకరణపై పార్లమెంట్లో ప్రశ్నిస్తా

విశాలాంధ్ర-భీమడోలు: ఎస్.సి. వర్గీకరణపై పార్లమెంట్లో ప్రశ్నిస్తానని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు అన్నారు. తొలిసారిగా జిల్లాకు వచ్చిన సందర్భంగా భీమడోలు దళిత సంఘాల నాయకులు బాబూరావును సన్మానిం చారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఎస్.సి. వర్గీకరణను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా రాజ్యసభలో చర్చిస్తానన్నారు. తనకు వచ్చిన నిధులతో జిల్లావ్యాప్తంగా వెనకబడిన దళిత గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని బాబూరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.మాన్సింగ్ నాగేంద్రప్రసాద్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రైతులు కునాల్ అగ్రో ప్రొడక్ట్ వాడండి

విశాలాంధ్ర - ఉండి : ఆక్వా రైతులకు మేలైన, నాణ్యమైన కునాల్ ఆగ్రో ప్రొడక్ట్సను సరసమైన తక్కువ ధరకు అందు బాటులో ఉంచినట్టు సంస్థ మేనేజింగ్ పార్ట్నర్ కొమ్మన చిరంజీవి అన్నారు. మండల కేంద్రం ఉండి గణపవరం రాష్ట్రీయ రహదారి ఆనుకొని ఉన్న పాత సీతారామ థియేటర్ గోడౌన్‌లో కూనల్ ఆగ్రో ప్రోడక్ట్ ఉత్పత్తులు ఫీడును కొమ్మన చిరంజీవి మాజీ ఏఎంసీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు ఫీడ్ గౌడన్‌ను శనివారం ప్రారంభించారు. కునాల్ ఆగ్రో ప్రోడక్ట్ ఫీడ్ తొలి బ్యాగ్‌ను వెలివర్రుకు చెందిన ఆక్వా రైతు ముదునూరి భాస్కర్ రాజుకు చిరంజీవి సాంబశివరాజు అంద జేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ఆక్వా రైతులు ఒక నెల కునాల్ అగ్రో ప్రోడక్ట్ ఫీడ్‌ను వాడి చూడండి చేపల ఎదుగుదల బాగుంటేనే ఇతర ఆక్వా రైతులకు చెప్పండి అని పిలుపునిచ్చారు. సాంబరాజు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన కునాల్ ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించేందుకు ఆగ్రో ప్రొడక్ట్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏగేశ్న మహేష్ రాజు, దిలీప్ కుమార్ రాజు, ముదునూరి రామ కొండరాజు, ముదునూరి భాస్కర్ రాజు, ఏడిద వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సభలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కలిదిండి: రీ సర్వే గ్రామ రెవెన్యూ సభలను రైతులందరూ ఉపయోగించుకుని భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించు కోవాలని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండలంలోని మట్టగుంట గ్రామంలో రీ సర్వే గ్రామ సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్న రీసర్వే గ్రామ సభల్లో విస్తీర్ణం తేడాలు, పేర్లు మార్పులు, ఆధార్ నెంబర్లు మార్పు, ఫోటో మార్పులు, పాస పుస్తకములు కొరకు అప్లికేషన్లు,సెపరేట్ ఎల్ పి ఎం చేసుకునేందుకు గ్రామ సభల ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్‌విఎస్ రామకృష్ణ, సర్వేయర్ మహమ్మద్ షమీ, ఆర్‌ఐ శ్యామల,వివిధ గ్రామాల వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, అండ్రాజు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఎదుగుదల చూడలేక కార్యాలయం కూల్చివేత

విశాలాంధ్ర - చింతలపూడి : సీపీఐ ఎదుగుదల చూసి ఓర్వలేక కొంతమంది విచ్చిన్నకర శక్తుల కుట్రతోనే బుట్టాయిగూడెం మండలంలో సీపీఐ మండల కార్యాలయాన్ని ప్రభుత్వ అధికారులు కూల్చివేశారని పార్టీ మండల కమిటీ పేర్కొంది. ఈ మేరకు శనివారం మండల కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది. బుట్టాయిగూడెం మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ దిన దిన అభివృద్ధి చెందుతుంటే చూడలేని బూర్జువా పార్టీల ఒత్తిడితో మండల తహసీల్దార్ సిపిఐ కార్యాలయాన్ని పడగొట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాల్లో ఎన్ని పోరంబోకు స్థలాలను కబ్జాదారులు ఆక్రమించుకున్నారో వాటి వివరాలన్నీ వెలికి తీయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. బుట్టాయిగూడెం తహసీల్దార్ బాధ్యత వహించి పడగొట్టిన ప్రదేశంలోనే సిపిఐ కార్యాలయాన్ని నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య,మండల సహాయ కార్యదర్శులు పుల్లూరి సోమశేఖర ఆచార్యులు,తొర్లపాటి బాబు, మండల కమిటీ సభ్యులు జంగా రామచంద్రారెడ్డి, బాడ వజ్రం, ఎస్కే జానీ, తదితరులు ఉన్నారు.

విజయ మెస్ మూసివేత

విశాలాంధ్ర -భీమవరం: ఉండి రోడ్డులోని విజయ మెస్ ను మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్ర రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోటల్ వ్యర్థాలను డ్రైనేజీలో పడవేయడం, అపారిశుద్ధ్య పరిస్థితులను గమనించి కమిషనర్ మెస్ నిర్వాహకులను హెచ్చరించారు. తినుబండరాల్లో రంగు పదార్థాలు కలపడాన్ని గుర్తించి, అపరాధ రుసుము విధించి తాత్కాలికంగా మెస్‌ను మూసివేయించారు. తనిఖీల్లో అసిస్టెంట్ కమిషనర్ సి.హెచ్.వెంకటేశ్వరరావు, ఎంహెచ్‌ఓ డాక్టర్ చైతన్య, శానిటరీ ఇన్స్పెక్టర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఏడాది పొడవునా సీపీఐ ఉత్సవాలు

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపు

విశాలాంధ్ర - ఉండి : సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఏడాది పొడవునా 2025 డిసెంబరు 26 వ తేదీ వరకు ఘనంగా నిర్వహించుకోవాలని సీపీఐ పశ్చిమ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపు నిచ్చారు. ఉండి సీపీఐ కార్యాలయంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాల వాల్ పోస్టర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భీమా రావు మాట్లాడుతూ 1925 డిసెంబరు 26న కాన్పూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆవిర్భావం జరిగిందన్నారు. ఈనెల 26 వ తేదీ నాటికి 99 వసంతాలు పూర్తి చేసుకుని నూరవ వసంతంలోకి అడుగిడిందన్నారు.

ఏడాది పొడవునా శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుట ద్వారా సీపీఐ వందేళ్ళ ఉద్యమపోరాట చరిత్ర ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలన్నారు. దేశ స్వాతంత్ర్య సముపార్జ నకు, శ్రమజీవులు అభ్యున్నతికి ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర సీపీఐ సొంతమన్నారు. భూమి కోసం,భుక్తి కోసం,శ్రమజీవుల బానిసత్వ విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేలమంది కమ్యూనిస్టులు ప్రాణం త్యాగాలు చేశారన్నారు.పశ్చిమ గోదావరి జిల్లాలో 18 మంది కమ్యూ నిస్టులను కాల్చి చంపారని గుర్తు చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు,సీపీఐ నాయకులు సనపల శ్రీనివాస్,పున్నాని అప్పారావు, బైరెడ్డి వెంకట్రావు, యడ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సిఆర్ఎంటిలు బాధ్యతగా పనిచేయాలి

విశాలాంధ్ర-లింగపాలెం: విద్యా సంబంధమైన విషయాల్లో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఏలూరు జిల్లా సమగ్ర శిక్ష అదనపు కోఆర్డినేటర్ కురేళ్ళ పంకజ్ కుమార్ అన్నారు. జిల్లాలోని సిఆర్ఎంటిలు మర్యాదపూర్వకంగా పంకజ్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీసీ మాట్లాడుతూ గ్రామాల్లో సమగ్ర శిక్ష లక్ష్యాలను సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. మండలాల్లో పనులు పెండింగ్ లేకుండా చూసే బాధ్యత సిఆర్ఎంటీల మీద ఉందని అన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి జె. రవీంద్ర, అకాడమిక్ మోనిటరింగ్ అధికారి రామారావు, సిఆర్ఎంటి జిల్లా అధ్యక్షులు కమలాకర్, సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.

పోలవరాన్ని అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

విశాలాంధ్ర-పోలవరం: పోలవరం నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. శనివారం మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలవరం మండలంలో సిసి రోడ్లు నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందో దాని అంచనా తయారు చేసి తమకు అందజేయాలని పంచాయతీ రాజ్ డీఈకి తెలిపారు. త్వరలోనే హౌసింగ్ పనులు కూడా మొదలు పెట్టనున్నట్లు చెప్పారు. గత ఐదు సంవత్సరాల పరిపాలనలో పోలవరం మండలంలో ఏ ఒక్కచోట కూడా పనులు జరగలేదని, ఆ పరిస్థితి ఈ ప్రభుత్వంలో రాకూడదన్నారు. మండల కూటమి నాయకులతో సమన్వయంగా పనిచేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరటం సాయి, రవి, తహసిల్దార్ సాయిరాజు, ఎంపీడీవో శ్రీనివాసరావు, సిఐ బాల సాయి, ఎస్సై పవన్ కుమార్, గునపర్తి చిన్ని, కొణతాల ప్రసాదు, మండల స్థాయి అధికారులు ఉన్నారు.

సమావేశానికి రాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు



విశాలాంధ్ర - ముదినేపల్లి : మండల సర్వసభ్య సమావేశానికి రాని అధికారులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి మండల సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలుసార్లు అధికారులు సమావేశానికి రాకపోవడం ఆశాఖల సమస్యల కోసం ఎదురుచూస్తు న్నారని ఇందువలన గ్రామాల అభివృద్ధి కుంటు పడుతోందని ఎంపీపీ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రించడం సమంజసం కాదన్నారు. ఈనెల 31 కల్లా గ్రామాలలో మంచినీటి చెరువులు నింపుకోవాలని మరుసటి రోజు నుండి కాలువలు కట్టివేస్తారని ఇరిగేషన్ ఏఈ తెలిపారు. వైనాకలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని ఏఈ పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వై.రామకృష్ణ, వైస్ ఎంపీపీ రాచూరి రాధ, కో ఆప్షన్ సభ్యులు షేక్ అల్లా బక్షు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కుక్కునూరు: సీపీఐ బుట్టాయగూడెం కార్యాలయాన్ని కూల్చివేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ బుట్టాయగూడెం కార్యాలయాన్ని కూల్చివేయడం అమానుషం అన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ కార్యాలయ కూల్చివేతకు పాల్పడిన రెవెన్యూ,పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వెంకటాచారి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల, జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య,కూరాకుల బాబూరావు, మండల కార్యవర్గ సభ్యులు మడిపల్లి రమణయ్య పాల్గొన్నారు.

ఎస్.సి కులగణనపై సోషల్ ఆడిట్

విశాలాంధ్ర -భీమవరం: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ జనాభా వారి వివరాలపై ఎస్సీ కులగణన వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచామని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ వరకు దీనిపై అభ్యంతరాలు స్వీకరిస్తారని, జనవరి 6వ తేది వరకు అభ్యంతరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమగ్ర వివరాల సేకరణ అనంతరం జనవరి 10న కులగణన తుది వివరాలను గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తారని వివరించారు.పేరు, అధార్, పుట్టిన తేది వయస్సు, ఉపకులం, మరుగు దొడ్డి సౌకర్యం, తాగునీటి సౌకర్యం, విద్యార్హత, వృత్తి వ్యవసాయం ఇతర వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తారని డేటా పై అభ్యంతారాలను వీఆర్వోలు స్వీకరించి, మూడు దశల్లో తనిఖీలు చేసి దశల వారీగా పై స్థాయి వరకు నివేదికలను పంపుతారని అనంతరం వాటిని ర్యాండమైజేషన్ పద్దతిలో తనిఖీలు చేసి వెబ్ పోర్టల్ ఉంచుతారని తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : జీలుగుమిల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ కోర్స పోచమ్మ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ మండల అభివృద్ధికి అధికారు లంతా సహక రించాలని ఆమె కోరారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపేట వేస్తున్నామని తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో సిసి రోడ్లు పూర్తి చేస్తున్నామన్నారు.

గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఎంపీటీసీ నాలి శ్రీను, సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగన్ అసమర్థ పాలన వల్లే ప్రజలపై భారం

విశాలాంధ్ర - ముదినేపల్లి : నాటి సీఎం జగన్ అసమర్థ పాలన వల్లే విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడిందని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అన్నారు.

వైసీపీ ఎన్డీఏకు వ్యతిరేకంగా ఆందోళన పై మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు తగదన్నారు. ప్రజా క్షేత్రంలో వాస్తవాలు వివరిస్తామన్నారు.

శ్మశాన భూమికి మహర్దశ ఎప్పుడో ?

విశాలాంధ్ర - నల్లజర్ల : చీపురుగూడెం గ్రామం ఎస్సీ పేటకు ఆనుకొని ఉన్న శ్మశానాల భూమి చెత్తాచెదారం పెద్ద పెద్ద చెట్లతో ముళ్ళ తుప్పలతో నిండిపోయింది. ఎస్సీ పేటలో ఎవరైనా మరణిస్తే ఆ భూమిలో మరణించిన వారిని ఖననం చేయాలంటే ఆ ప్రదేశంలోకి వెళ్ళడానికి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆ స్మశాన భూమిలో పెద్ద పెద్ద పాములు విష జంతువులు ఉంటున్నాయి . వర్షాకాలంలో కానీ , రాత్రిపూట కానీ మరణించిన వారిని తీసుకుని వెళ్లాలంటే ఆ ప్రాంతమంతా గాఢాంధకారముగా కనిపిస్తుంది. కనీసము విద్యుత్ దీపాలు కూడా లేని దుస్థితి , కనీసము నీరు కూడా లేని దుస్థితి అక్కడ పరిస్థితి చూసినట్లయితే ఎడారిలా కనిపిస్తుంది . అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకుని మా గ్రామానికి స్మశాన భూమిలో విద్యుత్ దీపాలను తక్షణమే వేయాలని, అదేవిధంగా వాటర్ ట్యాంకు కట్టించాలని అక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారం పంచాయతీ వారు తొలగించాలని చీపురు గూడెం ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు

ఘనంగా రతన్ టాటా జయంతి వేడుకలు

- దివ్య విద్యాసంస్థల్లో ఆకట్టుకున్న మానవ నమూనా

విశాలాంధ్ర - రాజానగరం : ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా జయంతి నీ పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజానగరం లోని దివ్య విద్యాసంస్థల్లో టాటా జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా దివ్య స్కూల్ కి చెందిన సుమారు 300 మంది విద్యార్థులతో ప్రదర్శించిన రతన్ టాటా మానవ నమూన ఆకృతి అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థలు వైస్ చైర్మన్ బర్ల విజయ్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి రతన్ టాటా అందించిన సేవలను గుర్తుచేశారు. రతన టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కంపు భరించలేకపోతున్నాం..

విశాలాంధ్ర - నల్లజర్ల : చీపురు గూడెం గ్రామంలో పంచాయతీ వారు డ్రైనేజీలు తీసి అందులో వచ్చిన చెత్తాచెదారం రోడ్లమీద వేయడంతో ఆ చెత్తాచెదారం మురుగు వాసన వస్తుందని కంపు భరించలేమంటూ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. డ్రైనేజీలు తీసి ఆ చెత్తచెదారం రోడ్డు మీద వేస్తున్నారని, ఆ చెత్త పేరుకు పోవడం వల్ల రోడ్లమీద దోమలు దాటికి మేము తట్టుకోలేక పోతున్నామని, వాటి వలన విష జ్వరాలు మలేరియా, డెంగు జ్వరాలు వస్తున్నాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్లు మీద వేసిన చెత్తాచెదారం పంచాయతీ వారు తీయకపోగా, రోడ్లన్నీ బురదమయంగా కనబడుతున్నాయి. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామాన్ని శుభ్రపరచవలసిందిగా కోరుచున్నారు .

సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - సీతానగరం: సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ చూపిన ప్రభుత్వ విద్యార్థులు. మండలంలో వెదుళ్ళపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలు జరిగాయి. మండలంలో గల ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి వ్యక్తిగత, గ్రూప్, టీచర్ కేటగిరీ లలో పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అతిధులుగా బొబ్బిలంక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోలా సత్యనారాయణ, మిర్తిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్రినాద్ రావు హాజరయ్యారు. దీనికి వ్యాఖ్యాతగా సతీష్ బాబు వ్యవహరించగా మోహన్ రావు, ఝాన్సీ, సతీష్ జడ్జిలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో టీచర్ కేటగిరీ లో జి. శేఖర్ (రఘుదేవపురం), వ్యక్తిగత విభాగంలో గీతా సాయి ప్రభు (రఘుదేవపురం), గ్రూప్ స్టూడెంట్స్ విభాగంలో ప్రసాద్, మూర్తి (బొబ్బిలంక) లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో జీవీ వి. సత్యనారాయణ, ఆదేపల్లి సత్యనారాయణ, మోహన్, పోసియ్య, పాఠశాల ఇంచార్జి

ప్రజలకు, న్యాయ వ్యవస్థకు వారధిగా
వలంటీర్లు పనిచేయాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : ప్రజలకు ఉన్న న్యాయపరమైన సమస్యలను తేలికగా పరిష్కరించడంలో భాగంగా పారా లీగల్ వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశామని తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జ్ ఎం అనురాధ అన్నారు. మండల లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పారా వాలంటీర్ శిక్షణ తరగతులను శనివారం కొవ్వూరు పట్టణంలోని కోర్ట్ ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి అనురాధ మాట్లాడుతూ న్యాయ సమస్యలను పరిష్కరించడంలో ప్రజలకు న్యాయ వ్యవస్థకు వారధిగా వాలంటీర్లు పనిచేయాలని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవిగా చేసుకొని పరిష్కారం లభించక ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి సంబంధించిన హక్కులను వారికి తెలియజేస్తూ న్యాయపరమైన సలహాలను అందిస్తూ న్యాయవ్యవస్థ తో పారా లీగల్ వాలంటీర్లు కలిసి పని చేయాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జ్ జివిఎల్ సరస్వతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి సాయికృష్ణ, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జిబిటిఎస్ దేవి, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థం

విశాలాంధ్ర - నిడదవోలు : కౌమార దశలోనే వివాహాలు అనార్థాలకు దారి తీస్తాయని మండల అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ అన్నారు. నిడదవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిశోరి వికాసం మండలస్థాయి శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాల బాలికలు ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలన్నారు. ఆడపిల్లలను చదివించి వారిలో ఆత్మస్థర్యం పెరిగేలా శ్రద్ధ చూపాలన్నారు. దగ్గర సంబంధం ఆనో, ప్రభుత్వ ఉద్యోగం ఆనో తొందరపడి అమ్మాయిలకు చిన్నవయసులో పెళ్లి చేయడం వల్ల అనారోగ్య పాలయ్యి మరణాలు సంభవిస్తాయన్నారు. బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా బాలల సంరక్షణాధికారి రాజ్ కుమార్ కోల్ మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా బాలల్లో వికాసం సాధ్యమవుతుందన్నారు. బాలికలకు యుక్తవయసు రాకుండానే వివాహాలు జరిపించడం వల్ల వారి భవిత ప్రశ్నా ర్థకంగా మారుతుందన్నారు. మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లా డుతూ బాల్య వివాహాలను అరికట్టేల ప్రతి తల్లి తండ్రిలకు అవగహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు నళిని, లక్ష్మి, మండల అధికారులు , టీచర్స్, అంగన్వాడీ సిబ్బంది, మహిళా పోలీసులు, ఆరోగ్య కార్యకర్తలు, పాల్గొన్నారు.

బాధ్యతలు గుర్తించి వాహనాలు నడపాలి

- ఘనంగా ముగిసిన ఆర్టీసీ ఆన్ కాల్ డ్రైవర్స్ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : డ్రైవర్లు తమ బాధ్యతలు గుర్తించి వాహనాలు నడపాలనీ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం లోని ఏపీఎస్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైర్ బస్ మరియు ఆన్ కాల్ డ్రైవర్స్ రిఫ్రె షింగ్ శిక్షణ తరగతులు ఈ నెల 29తో ముగయనున్నాయి. దీనికి పురస్కరించుకొని ఆర్టీసీ డిపో కార్యా లయంలో శనివారం జరిగిన ముగింపు శిక్షణ తరగతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని సూచించారు. మరో అతిధి ట్రాఫిక్ సిఐ సూరిబాబు మాట్లాడుతూ డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న స్థానిక బ్రహ్మ కుమారీస్ కుమారి సత్యవాణి , ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ షబానా వివిధ అంశాలపై ప్రసంగించారు. దీనిలో భాగంగా ప్రశంసా పత్రాలు అందించి, అతిథులను సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా హైర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి రెడ్డి దుర్గాప్రసాద్,16 డిపోల సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్లు, డిపిటివో కార్యాలయం, డిఎం కార్యాలయం, ఆర్టీసీ ట్రాఫిక్,గ్యారేజీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్ హోల్ నిర్మాణం
విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - కడియం : డిసెంబర్ 16 వ తేదీన విశాలాంధ్ర పత్రికలో "ప్రమాదభరితంగా మాన్ హెూల్" శీర్షికన వచ్చిన వార్తకు స్పందన లభించింది. కడియం గ్రామంలో, గిరజాల వారి వీధిలో, రోడ్డు మధ్యలో ఉన్న మేన్ హెూల్, ఈ రోడ్డులో ప్రయాణించే వారికి ప్రమాదకరం గా మారింది. ఈ రోడ్డులో మధ్యగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉంది. డ్రైనేజీ శుభ్రం చేయడానికి ఈ మ్యాన్ హెూల్ ని ఉపయోగిస్తున్నారు. విశాలాంధ్ర పత్రిక తో పాటు వివిధ పత్రికలలో వచ్చిన వార్తలకు స్పందించిన అధికారులు మ్యాన్ హెూల్ నిర్మాణాన్ని చేపట్టడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. అయితే చెత్తను డ్రైనేజీలలో కాకుండా పంచాయతీ వారు ఏర్పాటు చేసిన వాహనాలలోనే వెయ్యాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. కానీ చెత్తను సేకరించే వాహనాలు రెగ్యులర్ గా రావడం లేదని, చెత్త వేయడానికి చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మన్మోహన్ సింగ్ మృతి
దేశ ఆర్థిక వ్యవస్థకు తీరనిలోటు

విశాలాంధ్ర - కొవ్వూరు : భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా ఉన్నప్పుడు అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని, అందులో భాగంగా నిరుపేదలకు ఉపాధి పథకం మన్మోహన్ సింగ్ హయంలోని వచ్చిందని కొవ్వూరు నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ మహమ్మద్ రఫీ ఉల్లాహ్ బేగ్ అన్నారు. మండలంలోని కాపవరం గ్రామంలో శనివారం మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి రఫీ గృహంలో కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మహమ్మద్ పాసి ఉల్లాహ్ బేగ్ ఆధ్వర్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక ప్రగ తిని సృష్టించిన మహా నాయకుడని, మన్మోహన్ మృతి భారత దేశ ఆర్థిక వ్యవస్థకు తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ అధ్యక్షులు కే బుజ్జి బాబు,మండలం అధ్యక్షులు సుంకర కృష్ణ, ఎస్సీ సెల్ పార్లమెంటు అధ్యక్షులు శాఖ పుల్లారావు, చాగల్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మట్ట సుబ్బారావు, ఎస్సీ సెల్ నియోజకవర్గ సెక్రటరీ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులతో తప్పని తిప్పలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని పురుషోత్తపట్నం నుండి రాజమహేంద్రవరం వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు మాత్రమే శరణ్యం. అయితే ఆ బస్సులు ఎప్పుడు ఎక్కడ ఆగిపో తా యో తెలియని దుస్థితి. ఆర్టీసీ బస్సుల్లో ప్రయ నించాలంటేనే స్థానికులు హడిలి పోతున్నారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్ర వరం నుండి పురుషోత్త పట్నం వెళ్తున్న ఆర్టీసీబస్సు మార్గమధ్య రఘుదేవ రపురంలోని ఆంజనేయ స్వామి ఆలయం కూడలి వద్దకు వచ్చే సరికి సాంకేతికత సమస్యతో శని వారం మధ్యాహ్నం ఆగిపోయింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులే బస్సును నెట్టి స్టార్ట్ చేసారు. కానీ తమ మార్గం లో తరుచూ ఏదోక సమస్యలతో మార్గమధ్యలో బస్సులు ఆగి పోతున్నాయని, ఆ సమయంలో బస్ డ్రైవర్, కండ క్టర్ మెకానిక్ అవతారం ఎత్తి మర మ్మతులు చేస్తా రని బస్సులోని ప్రయాణికులు చెప్పారు. ఉద్యోగ రీత్యా, కళా శాల, పాఠశాల చదువులు నిమిత్తం పురు షోత్తపట్నం, సీతానగరం నుండి రాజమ హేంద్రవరం ప్రతిరోజు అనేక మంది ప్రయాణి స్తున్నా మని, ప్రతిరోజు ఈ తిప్పలు తమకు తప్ప డం లేదని విద్యార్థులు తమదైన శైలిలో విమర్శలు గుప్పించారు. తాము ఎక్కే ఆర్టీసీ బస్సు మరమ్మతులతో నిలిచిపోవడంతో అనేక సందర్భంలో కళాశాలలకు, ఆఫీసులకు, కార్యాలయాలకు సమయానికి వెళ్ళలేక పోతున్నామని అవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టి ప్రయాణికు లకు ఇబ్బందులు లేకుండా ప్రయాణం సాగించే బస్సులను ఏర్పాటు చేయా లని డిమాండ్ చేశారు. అలాగే పురుషోత్తపట్నం నుండి రాజమహేంద్రవరం వెళ్లేందుకు ఉదయం సమయంలో 8 గంటల తర్వాత ప్రారంభమయ్యే బస్సులను గోక వరం బస్టాండ్ వద్ద నిలిపివేస్తున్నారని వీటిని తిరిగి ఆర్టీసీ డిపో వరుకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.

క్రమశిక్షణతో చదవాలి : సీఐ

విశాలాంధ్ర - సామర్లకోట : పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలపై దృష్టి సారించి, ఏకాగ్రతతో చదివితే మంచి ఫలితాలు వస్తాయని సామర్లకోట సిఐ కృష్ణభగవాన్ పేర్కొన్నారు. శనివారం సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను ఆయన సందర్శించి పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. విద్యార్థులు సెల్ ఫోన్లు, టీవీలలో వచ్చే కార్యక్రమాలకు ఆకర్షణ లేకుండా చదువుపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా భవిష్యత్తులో మీరు అనుకున్న లక్ష్యాలను చేరతారని, క్రమశిక్షణతో చదువుపై శ్రద్ధ కనబరిచి సమాజంలో గుర్తింపును సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించాన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాడపల్లి ఆలయంలో కమిషనర్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ స్వామి వారిని సందర్శించారు. వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎన్ఎస్ చక్రధర రావు, అధికారులు, నాయకులు ముదునూరి వెంకట రాజు, కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాథం పాల్గొన్నారు.

తెలుగు రచయితల ప్రపంచ మహాసభలో

ఆలమూరు యువ రచయిత శ్రీనివాస్

విశాలాంధ్ర - ఆలమూరు : కృష్ణాజిల్లా విజయవాడలో జరుగుతున్న ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహా సభలో ఆలమూరు యువ రచయిత గౌడ వర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ మహాసభ లకు అతిథిగా విచ్చేసిన తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరి పార్లమెంటు సభ్యులు, పార్లమెంటులో తెలుగులో ప్రమాణ స్వీకారం చేసిన తమిళనాడు ఎంపీ తమిళనాడులో తెలుగు భాష రక్షణ కోసం పాటుపడుతున్న భాషాయోధుడు, హోసూరు ఎమ్మెల్యేగా తమిళ అసెంబ్లీలో అప్పటి ముఖ్యమంత్రి జయలలితతో తెలుగులో మాట్లాడించిన కె గోపీనాథ్‌ను కలిసి తాను రచించిన "ఆలమూరోళ్ళ కథలు" పుస్తకాన్ని అందజేశారు. సభకు విచ్చేసిన పలువురు ప్రముఖ రచయితలకు ఆలమూరోళ్ళ కథలు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పుస్తక సంకలనకర్త గౌడవర్తి శ్రీనివాసును పలువురు అభినందించారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సదస్సులు

విశాలాంధ్ర - మామిడికుదురు : రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సదస్సులు నిర్వహిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వైవి సుబ్రహ్మణ్య చారి అన్నారు. శని వారం పెదపట్నం లంక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ గ్రామ సభలో ఆయన పాల్గొని ఈ సదస్సుల ద్వారా భూ సమస్యలు, సర్వే సమస్యలు, భూ వివాదాలు, తదితర సమస్యలపై, రైతుల నుంచి దర ఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొమ్ముల జంగమయ్య, గ్రామ కార్యదర్శి డి సురేష్, కొమ్ముల నారాయణస్వామి, ఆర్ఐ, వీఆర్ ఓలు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో 143 అర్జీలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం కురుకూరు రెవెన్యూ సదస్సులో శనివారం 143 అర్జీలు అందాయని తహశీల్దార్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ అర్జీలలో రీ సర్వేకు 131 ఆర్ఓఆర్‌కు 8 సబ్ డివిజన్‌కు రెండు ల్యాండ్‌కు సంబంధించి రెండు అర్జీలు అందాయని తహశీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు. అంతకుముందు కురుకూరు గ్రామంలో ఎస్సీ ఏరియాలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ తమ భూములను రి సర్వే చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సర్వేయర్లు, గ్రామ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ భద్రతపై

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలి

– రాష్ట్ర కాపు రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు తుమ్మలపల్లి నాగభూషణం

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా కేంద్ర, ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యత వహించాలని రాష్ట్ర కాపు రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకుడు తుమ్మలపల్లి నాగభూషణం హెచ్చరించారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కాపుల ఆరాధ్య దైవమైన పవన్ కళ్యాణ్ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రాణాలకు తెగించి ఏజెన్సీలో పర్యటించి రోడ్లు వేయించారని ఆయన సేవల్ని ప్రజలు హర్షిస్తుంటే ఆయనకు కల్పించిన భద్రతలో నకిలీ అధికారులు వుండటం కాపు జాతి ఆందోళన చెందుతోందని నాగభూషణం ఆవేదన చెందారు. పవన్ కళ్యాణ్ భద్రత కల్పించవలసిన ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి జన నాయకుడు పవన్‌కళ్యాణ్ భద్రత విషయంలో ఇంత బాధ్యతా రాహిత్యానికి పాల్పడటం దారుణమని నాగభూషణం ఆందోళన వ్యక్తంచేశారు. కాపుల ఆరాధ్య నాయకుడైన పవన్ భద్రత విషయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే నని నాగభూషణం స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ మీద ఈగ వాలిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం కాపులకు సమాధానం చెప్పాలని నాగభూషణం హెచ్చరించారు.

'లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్'లో ఫెన్సింగ్ క్రీడోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా ఉండూరులో గల లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్లో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కి నివాళులు అర్పిస్తూ శనివారం సంతాపసభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల అధినేత డా నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్య ఇంటర్నేషనల్ పాఠ శాల డైరెక్టర్ డా సుగుణ తదితరులు పాల్గొన్నారు. డా నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు భారతదేశ ఉన్నతికి ఎంతగానో దోహదపడ్డా యని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ప్రధానిగా ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని, అత్యున్నత పదవులు చేపట్టినప్పటికీ నిరాడంబరంగానే వ్యవహరించారని, ప్రాతఃస్మరణీయుడని కొనియాడారు. లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా సుగుణ, పాఠశాల ప్రిన్సిపాల్ వందన బోహ్రా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్ధనలు నిర్వహించారు. 13 జిల్లాల నుండి 160 మంది బాలబాలికలు పాల్గొన్నారు. లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా సుగుణ మాట్లాడుతూ ఫెన్సింగ్ అనేది ఒక యుద్ధ క్రీడ. ఈ క్రీడకు శారీరక మరియు మానసిక నైపుణ్యాలు రెండూ అవసరమని తెలియజేశారు. లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల ప్రిన్సిపల్ వందన బోహ్రా మాట్లాడుతూ ఫెన్సింగ్ క్రీడలో పాల్గొన్న పోటీదారులు తలకి మాస్క్ చెస్ట్ గార్డ్, చేతులకు చేతి తొడుగులు, కాళ్ళకు ప్రత్యేక బూట్లు ధరించి బరిలోకి దిగారని తెలియజేశారు.

సైబర్ నేరాల పై అవగాహన

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం టౌన్‌లోని మోహన్ నగర్ టిట్కో గృహాల వద్ద పట్టణ సీఐ జి శ్రీనివాస్ మరియు పిఠాపురం టౌన్ పోలీస్ సిబ్బంది సైబర్ నేరాల పై అవగాహన, కాక్టెయిల్స్, జూదం కేసులు, బైండోవర్ కేసులు , ఇతర విషయాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారికి వారి కుటుంబానికి ఆర్థిక పరిస్థితులు పై ఎలా ప్రభావం చూపగలదో కూడా వారిని వివరించారు. ఈ సమావేశం ద్వారా రాబోయే సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు వారి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, సంతోషంగా ఉండాలని ఎటువంటి జూదాలకు వెళ్లి వారి డబ్బులు పోగొట్టుకోకూడదని సీఐ హెచ్చరించారు.

తప్పులతడకగా ఎస్సీ కులగణన సర్వే

విశాలాంధ్ర - కరప : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ప్రభుత్వం చేపట్టిన కులగణన ఎస్సీలు పాలిట శాపంగా మారింది. కరప గ్రామ సచి వాలయంలో గ్రామంలో ఉన్న ఎస్సీలు పూర్తి సమాచారాన్ని పొందుపరచ కుండా ఎస్సీ కులగనన పత్రాలను పబ్లిష్ చేసి సచివాలయంలో ఉంచారు. ఇందులో కరపలో అంబేద్కర్ నగర్, పంచాయతీ వద్ద ఉన్న ఎస్సీ కాలనీలకు సంబంధించిన 351 మందికి మాత్రమే కులగణన జరిగింది. మిగిలిన కాలనీలు నక్క వారి పేట, రామ కంచి రాజు నగర్, పేపకాయలపాలెం సీతమ్మ పేటల యందు ఎస్సీ సామాజిక వర్గం నివసించుచున్నారు. ఈ కాలనీ వాసులకు కులగనన జరగలేదు. దీంతో ఆ కాలనీలో నివసిస్తున్న ఎస్సీ సామాజిక వర్గం అంతా కులగనన సర్వే సక్రమంగా జరగలేదని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. దీనిపై ఎస్సీ నాయకులు సాదె వీరరాఘవులు కరప గ్రామ సచివాలయంలో పబ్లిష్ చేసిన కులగణన పత్రాలను పరిశీలించి వీఆర్వో సమాచారం అందించి కరపలో ఉన్న మొత్తం ఎస్సీ జనాభాకు సంబంధించిన సర్వేను సమగ్రంగా చేసి ఎస్సీ జాబితాలో పొందుపరచాలని తెలిపారు. ఈ కులగణన సర్వే చేసిన అధికారులు పై తాసిల్దార్ సమగ్రంగా విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

జగన్ అవినీతి వల్లే విద్యుత్ భారం : బోళ్ల

విశాలాంధ్ర - రాజోలు : రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి వలనే ప్రజలపై విద్యుత్ భారం పడిందని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి, పెద్దాపురం నియోజక వర్గం పరిశీలకులు బోళ్ల వెంకట రమణ అన్నారు. శనివారం ఆయన రాజోలులో మాట్లాడుతూ మీ పాలనలో విద్యుత్ ఛార్జిలు పెంచి ఇప్పుడు మారల మీరే ధర్నాలు చేయడం ప్రజలను మోసం చేయడం కాదని ప్రశ్నించారు. జగన్ అవినీతి వలనే రూ.1,29,000 కోట్లు విద్యుత్ భారం పడింది అన్నారు. విద్యుత్ ఛార్జీలు గత వైసీపీ ప్రభుత్వం విపరీతంగా పెంచి ఇప్పుడు కూటమి ప్రభుత్వం పెంచిందనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

విశాలాంధ్ర - ఆలమూరు : వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, స్థానిక ఎస్సై అశోక్ అన్నారు. ఆలమూరు మండలంలోని జొన్నాడ సెంటర్లో శనివారం సాయంత్రం వారు వాహనదారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం పట్టణ బిజెపి అధ్యక్షుడిగా అయ్యప్ప ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : పట్టణ బిజెపి అధ్యక్షుడిగా పైల అయ్యప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక బిజెపి కార్యాలయంలో జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో పట్టణ బిజెపి అధ్యక్షుని నియామక ఎన్నికలు శనివారం నిర్వహించారు. అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా ముగ్గురు అభ్యర్థులు అధ్యక్ష స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ముగ్గురు అభ్యర్థుల్లో పైల అయ్యప్ప, చింతల పాండవులు, రౌతు వెంకన్న బాబు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినప్పటికీ చిట్టచివర్లో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకున్నారు. దీంతో పైల అయ్యప్ప ఎన్నిక ఏకగ్రీవమయ్యింది. ఈ మేరకు ఏలేశ్వరం టౌన్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించిన ఉమ్మిడి వెంకట్రావు అయ్యప్పను పట్టణ బిజెపి అధ్యక్షుడిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కామినేని జయశ్రీ, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ మట్టా మంగరాజు, ఏలేశ్వరం టౌన్ ఎలక్షన్ అబ్జర్వర్ సింగిలిదేవి సత్తిరాజులు ఎన్నికైన ధ్రువీకరణ పత్రం ఇచ్చి ఏలేశ్వరం టౌన్ అధ్యక్షునిగా పైల అయ్యప్పను నియమించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ బిజెపి నాయకుడు పైల సుభాష్ చంద్రబోస్, గిడిజాల రాజా, బాబి, దొర, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - కొవ్వూరు : మున్సిపల్ కౌన్సిల్ సాధన సమావేశం శనివారం కొవ్వూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్ 42 అంశాలతో కూడిన అజెండాను ప్రవేశపెట్టారు. అజెండాలోని ప్రతి అంశాన్ని కౌన్సిల్ సభ్యులు పరిశీలించి అభిప్రాయాలు తెలియజేయడంతో చైర్పర్సన్ భావన రత్న కుమారి ఆమోదం తెలిపారు. 42 అంశాలను కౌన్సిల్ సభ్యులు పరిశీ లించగా 18వ అంశాన్ని వాయిదా వేసినట్లుగా చైర్పర్సన్ తెలిపారు ఈ కార్యక్ర మంలో కౌన్సిల్ సభ్యులు కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

2నుంచి 7వరకు సాంప్రదాయ క్రీడలు

విశాలాంధ్ర - జగ్గంపేట : గ్రామీణ ప్రాంతాల యువత జూదాలు, అశ్లీల నృత్యాలు, మత్తు పదార్థాలు వంటి అసాంఘిక కార్యక్రమాల వైపు వెళ్లకుండా ఉండేందుకు పోలీసు శాఖ సాంప్రదాయ క్రీడలు నిర్వహిస్తున్నట్లు సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన ఈమేరకు ఒక ప్రకటన విడు దల చేశారు. సర్కిల్ పరిధిలోని కిర్లంపూడి, జగ్గంపేట, గండేపల్లి మండలాల ఎస్ఐలు జనవరి 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు యువత సంప్రదాయ క్రీడలైన వాలీబాల్, కబడ్డీ, త్రో పోటీలు నిర్వహిస్తారన్నారు. అలాగే మహిళ లకు, బాలికలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ లాంటి గేమ్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫైనల్స్‌లో గెలుపొందిన వారికి 7వ తేదీ సాయంత్రం బహుమతి ప్రదానం చేస్తామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఖచ్చితంగా ఈ మండలాలకు చెందిన వారు మాత్రమే అయి ఉండాలన్నారు. టీమ్ లలో ఇతర మండలాల వారిని అనుమతిలేదని తెలి పారు. జరగదన్నారు. ఒక టీంలో వ్యక్తి మరో టీంలో ఆడకూడదన్నారు. కబడ్డీ, వాలీబాల్ ఆడే యువత వయస్సు 18 నుండి 25 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. అలాగే మహిళల త్రో బాల్, కబడ్డీ పోటీలు నిర్వహించాన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు జనవరి ఒకటో తేదీ సాయంకాలం లోపు పోలీసు వారిని సంప్రదించాలన్నారు.

హిందువులుకు అందరూ ఆత్మీయ బంధువులే

విశాలాంధ్ర - పిఠాపురం : ప్రపంచంలో ఉన్న ప్రతి జీవి, ప్రతి మనిషి హిందువులకు ఆత్మీయ బంధువులే అని సమరసత సేవా ఫౌండేషన్ ప్రాంత పెద్దలు శివ రామ కృష్ణయ్య అన్నారు. పిఠాపురం శ్రీ సూర్య రాయ విద్యానంద గ్రంథాలయ భవనంలో జిల్లా సహ కన్వీనర్ కంబాల నారాయణరావు అధ్యక్షతన జరిగిన సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొంత మందికి సనాతన ధర్మం అర్థం కాక అపార్ధాలుతో మాతృ దేశాన్ని, మాతృ భాషను ప్రేమించ లేక పోతు న్నారని, జాతీయ జెండాను, జాతీయ గీతాన్ని గౌరవించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు ఎలా ఉన్నప్పటికీ అందరూ మనకు ఆత్మీయ బంధువులే అని మరోసారి తెలిపారు. హైందవ శంఖారావం సభను విజయ వంతం చేయడానికి సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామానికి తిరుగుతూ లక్షలాది మందిని తరలించే ప్రయత్నం చేస్తుందని ఆర్ ఎస్ఎస్ గోదావరి విభాగ వ్యవస్థాపక ప్రముఖ పెమ్మసాని రామచంద్రరావు తెలిపారు. ధర్మం కోసం, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానీయుల స్ఫూర్తితో ప్రతి కార్యకర్త పని చేయాలని సమరసత సేవా ఫౌండేషన్ గోదావరి జోన్ ప్రభారి నండూరి కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గోదావరి జోన్ ధర్మ ప్రచారక్ తోట జగన్నాథం, జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘు, మహిళా విభాగం ప్రముఖ అదట్రా వరహాలు బాబు, జిల్లా పరియోజన సహ ప్రముఖ చత్రపతి శివాజీ, జిల్లా మహిళా సహ కన్వీనర్ వాసం శెట్టి సూర్య వతి, ఖండ ధర్మ ప్రచారకులు, మండల కన్వీనర్లు సహ కన్వీనర్లు మహిళా కన్వీనర్లు, సహ కన్వీనర్లు పాల్గొన్నారు.

మెప్మా అర్బన్ మార్కెట్ నిర్వహణ

విశాలాంధ్ర - కాకినాడ : మహిళా స్వయం సహాయక సం ఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలకు సంబంధించి ప్రతి నెలా ఏర్పాటు చేసే మెప్మా అర్బన్ మార్కెట్‌ను కాకినాడ నగరంలో శనివారం ప్రారంభించారు. కాకినాడ నగరం లోని రిజర్వ్ పోలీసు లైన్ సమీపంలోని ఉన్న ఓల్డ్ మీ సేవ కేంద్రంలో ఈ ప్రద ర్శన ఏర్పాటు చేశారు. నగరంలోని పలు మహిళా స్వయం సహాయక సం ఘాల సభ్యులు తయారు చేసిన పలు ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. ఈ ప్రదర్శనను టీపీఆర్వో కె శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి వెంకట్రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఓలు, సెల్లర్ పాయింట్ డీఆర్‌పీ అమృత కల్యాణి, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో పలు ఉత్పత్తులను ప్రదర్శించారు. నగర ప్రజలు ఈ అర్బన్ మార్కెట్‌ను సందర్శించి మహిళా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

దంతవైద్య కోర్సులను సూపర్ స్పెషాలిటీస్ అనుసంధానం చేయాలి

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత పోటీ ప్రపంచంలో దంతవైద్య కోర్సులను సూపర్ స్పెషా లిటీస్‌కు అనుసంధానం చెయ్యాల్సిన ఆవశ్యకత ఉందని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు అన్నారు. మండలంలోని జిఎస్ఎల్ కళాశాలలో శనివారం జరిగిన ఫ్రెషర్స్ డే వేడుక లకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లా డుతూ బిడిఎస్ కోర్సును పూర్తిగా పునర్నిర్వచిం చవలసిన అవసరం వుందన్నారు. పనికిరాని పుచ్చి పోయిన పన్ను పీకడంతో మొదలైన దంత వైద్యం, శాఖోపశాఖలుగా విస్తరించి యాక్సి డెంట్ కేసుల్లో అత్యవసర సర్జరీల వరకు, కన్ను, ముక్కు, దవడ చెదిరి పోయినపుడు పునర్నిర్మించే కాస్మో టిక్ సర్జరీ వరకు విస్తరించిం దన్నారు. ఈఎన్టి చదివిన వైద్యులకు సూపర్ స్పెషాలిటీ విభాగమైన ఆం కాలజీ హెడ్ అండ్ నెక్ సర్జరీ చదు వుకోడానికి అనుమతించినట్టే బిడి ఎస్ (బాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జరీ) కోర్సును కూడా ఇతర మెడికల్ సూపర్ స్పెషాలిటీ, సబ్ స్పెషాలిటీ కోర్సులకు అనుసంధానం చేయడం ద్వారా మరింత నైపుణ్యాలు పెంచుకోవడం జరుగు తుందన్నారు. జిఎస్ఎల్ సంస్థల చీఫ్ మెంటార్ డాక్టర్ గన్ని భాస్కరరావు,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంటా సునీల్ విద్యార్ధులకు మోటివేషనల్ అందిం చే అంశాలను వివరించారు. కళాశాల లక్ష్యాలను తెలిపారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళా శాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ పోస్టు భర్తీ కి ఆహ్వానం

దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేది జనవరి 18
జనవరి 22న మౌఖిక ఇంటర్వ్యూలు : పిడి దుర్గేష్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : పొరుగు సేవలు విధానంలో మైక్రో ఇరిగేషన్ ఇంజనీరు పోస్టును భర్తీ కోసం ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా ల కు చెందిన అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తూర్పు గోదావరి జిల్లా, ఎ.పి.ఎం.ఐ.పి., పథక సంచాలకులు, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. సదరు పోస్టుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య పథకము (ఎ.పి.యమ్.ఐ.పి), తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వారి కార్యా లయములో విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఖాళీగా వున్న మైక్రో ఇరిగేషన్ ఇంజనీరు పోస్టును పొరుగుసేవలు (అవుట్ సోర్సింగ్-ఎ.పి.సి.ఒ.యస్) ద్వారా భర్తీ చేయుటకు, బి.టెక్ (అగ్రికల్చర్ ఇంజనీరింగ్) విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుచున్నాము. కావున, ఆసక్తిగల అభ్యర్థులు వారి యొక్క దరఖాస్తుతో పాటు యస్.యస్.సి, ఇతర విద్యార్హతలు మార్కుల జాబితా మరియు “కుల ధృవీకరణ” పత్రములను విధిగా జతపరచి, ఈ కార్యాలయ ఇ-మెయిల్ apmiprecr uitm ent@gmail.com కు తేది 18.01.2025 సాయంత్రం 5.00 గం. లోపు పంపవలెను, తేదీ జనవరి 22 ఉదయం 10.30 గం.లకు వైటిసి భవనం, రూరల్ తహసిల్దార్ కార్యాలయం ప్రక్కన, బొమ్మురులోని ఎపిఎమ్ ఐపి కార్యాలయం వద్ద జరుగు మౌఖిక పరీక్షకు అన్ని ధృవ పత్రములతో, ఒక ప్రతి నకలుతో హాజరు కావలెనని తెలియ చేశారు. ఇతర వివరములకు సెల్ నెంబరు 7995087141ను సంప్రదించాలని తెలియచేసారు.

కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉంటా

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : నియోజక వర్గంలో కష్టాల్లో ఉన్న పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటానని ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు వైసీపీ నేత ముదునూరి మురళి రాజు అన్నారు. మండలంలోని అనారోగ్యా లతో బాధపడుతున్న పలు కుటుంబాలను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బర్ల గోవింద్,ఆది నారా యణ, జువ్వల దొరబాబు, బొల్లు నాగేశ్వరావు, మాగపు శివ పాల్గొన్నారు.

మునీశ్వరమ్మ మృతి బాధాకరం

చల్లా కుటుంబాన్ని పరామర్శించిన జగ్గిరెడ్డి

విశాలాంధ్ర - ఆల మూరు : వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం హయాంలో ఆల మూరు ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా పనిచేసి పేద ప్రజలకు విశేష సేవలు అందించిన చల్లా మునీ శ్వరమ్మ (80) మృతి బాధాకరమని, వ్యక్తిగతంగా తమకు తీరని లోటని కొత్త పేట మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆలమూరులోని పసుపులేటి వారి వీధిలో నున్న ఆమె నివాసానికి శనివారం స్థానిక వైఎస్ఆర్సీపీ శ్రేణులతో కలిసి మృతురాలు మునీశ్వరమ్మ కుమారులైన వ్యాపార వేత్త, డాక్టర్ చల్లా ప్రభాకరరావు, చల్లా నానాజీ, చల్లా భూషణంను పరామర్శించారు. వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటీ సీతామహా లక్ష్మి, మాజీ జడ్పీటీసీ బొక్కా వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ నాంద్ర నాగ మోహన్ రెడ్డి, నాయుడు ప్రసాద్, కోలానాని, జవ్వాది రవి, బూరయ్య పాల్గొన్నారు.

నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి

విశాలాంధ్ర - కాకినాడ : గోదావరి జిల్లాల నిరుద్యోగ గ్రాడ్యుయేట్‌లకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తానని తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్ఎల్సి ఇండ ిపెండెంట్ అభ్యర్థి బందారు రామమోహన్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గంలోని పాఠ శాల లు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, బార్ కౌన్సిల్, ఐఎంఎ కార్యాలయాలలను సంద ర్శించి గ్రాడ్యుయేట్లను ఓట్లను అభ్యర్థించారు. అధ్యా పకులు, ఉపాధ్యాయలు, డాక్టర్లు, న్యాయవాదులు, విద్యార్థి సంఘాల నాయ కులను వ్యక్తిగతంగా కలిసి మద్దతు కోరారు. వారికి స్థానికంగా ఉపాధి అవ కాశాల కల్పనను రాష్ట్ర ప్రభు త్వం కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. తాను ఎన్నికైతే చేపట్ట బోయే కార్యక్రమాలు వివరించి,ఓటు తనకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డా మధుర నరసింహమూర్తి, రంకిరెడ్డి శ్రీనివాస్, గోపాలం, సుందర రామయ్య,బాదం సుధాకర్ రెడ్డి నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు.

కేదార్లంక గ్రామంలో రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : మండలం లోని అద్దంకివారిలంక, కేదా

ర్లంక గ్రామాల లో శనివారం ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాతి గవరయ్య, వీది వెం కట రెడ్డిల అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ నెల 10వ తేదిన ప్రారంభించిన రెవెన్యు సదస్సులు నేటితో ముగిశాయి. ఈ రెవెన్యు సదస్సులలో ఎక్కువగా భూ సమస్యల పై దరఖాస్తులు అందినట్లు తహసీల్దార్ చిన్నారావు మీడియాకు తెలిపారు. అలాగే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలుపై వినతులు అందినట్లు తెలియచేశారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు నిర్ణీత గడువులో రెవిన్యూ సదస్సులలో వచ్చిన వినతులు పరిష్కారం జరుగుతుందని కొత్తపేట డివిజినల్ డివిజనల్ అధికారి రాజేశ్వర రావు పేర్కొ న్నారు. ముందుగా రెవిన్యూ సదస్సుల పై గ్రామంలో అవగహన ర్యాలీ చేప ట్టారు. ఈ రెవెన్యూ సదస్సులో ప్రత్యేక అధికారి రాజేశ్వర రావు, ఆర్ఐ అర్జమ్మ, ఏవి లంక మాజీ ఎంపీటీసీ గాలిదే వర వసంత రాయుడు, కేదార్లంక ఎంపీటీసీ యర్రం శెట్టి నాగేశ్వరరావు, టీడీపి శ్రేణులు రంకిరెడ్డి వెంకటేశ్వ రావు, వీది ప్రసాద్, విఆర్ వోలు, సర్వేయర్‌లు రైతులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **TADI SANTHA KUMARI (New Name), W/O TADI JOHN BABU,** Previously Called **TADI SANTHI KUMARI (Old Name),** Resident of D.No:9-62, Ganga Vari Cheruvu, Near M.P.P. School, Kadali Village, Razole Mandalam, B.R.Ambedkar Konaseema Dist., Pin:533246, Andhrapradesh. I have changed my name from **TADI SANTHI KUMARI (Old Name) To TADI SANTHA KUMARI (New Name)** for all practical purposes.

పార్టీలకు అతీతంగా సంక్షేమం అమలు

- రూ.246కోట్లతో రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధి
- డ్వాక్రా సంఘాలకు రూ.116 కోట్లు పంపిణీ
- మీడియా సమావేశంలో మంత్రి సుభాష్

విశాలాంధ్ర - అమలాపురం : రామచంద్రపురం నియోజవర్గంలో రూ.246 కోట్లు వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. శనివారం ఆయన రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు పూర్తయిన సందర్భంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని మీడియా సమావేశం ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా, కక్ష సాధింపు లేకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా రామచంద్రపురం నియోజవర్గంలో రోడ్ల మరమ్మత్తుల కోసం ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ద్వారా రూ.15 కోట్లు వెచ్చించి పనులు చేస్తున్నట్టు తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా రూ.9.72 కోట్లతో పనులు, డ్వాక్రా స్వయం సహాయక సంఘాలకు రూ.116 కోట్లు అందించామన్నారు. ఇటీవల వరదల వల్ల జరిగిన పశునష్టం, కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం, పశువుల షెడ్ల నిర్మాణం వంటి పనులకు నిధులు కేటాయించామన్నారు. గడచిన ఆరు నెలల్లో రూ.246 కోట్లతో రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధి చేసామని వెల్లడించారు. నియోజవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కింద రూ.73. 84 కోట్లు పంపిణీ చేసామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా రూ.6.89 కోట్లతో, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 46 మంది నిరుపేదలకు రూ.86 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించామని ప్రకటించారు. గత వైసిపి పాలనలో రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టేసారని విమర్శించారు. పలుమార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై మోపారన్నారు. తగదునమ్మా అంటూ ఇప్పుడు నిరసనలు వ్యక్తం చేయడం, కూటమి ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నంలో భాగమన్నారు. సిఎం చంద్ర బాబు గత ప్రభుత్వ హయాంలోనే 1.5 లక్షల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు.

శలపాక బాధిత కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాటిస్తే తప్పకుండా నూరు శాతం అమలు చేస్తారని మరోసారి నిరూపించుకున్నారు. గత దీపావళి రోజున కాకినాడ జిల్లా కాజులూరు మండలం శలపాక గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఆ కుటుంబాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం వేరు వేరుగా ఆ కుటుంబాలను పరామర్శించి అప్పటికప్పుడు మట్టి ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఆ తర్వాత మంత్రి సుభాష్ బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఆ సమయంలో భర్తను కోల్పోయి ఎనిమిది నెలల చిన్నారితో ఉన్న బత్తుల శ్రీవల్లిను చూసి మంత్రి చలించిపోయారు. భర్తను కోల్పోయి ఉపాధి కరువైన అభాగ్య మహిళను, ఆ చిన్నారిని ఆదుకుంటానని మాట ఇచ్చారు. చిన్నారి పవన్ కుమార్ భవిష్యత్తు కోసం రూ.50 వేల రూపాయలు చెక్‌ను శనివారం శలపాక గ్రామ సర్పంచ్ పోతుల గని రాజు, మాజీ సర్పంచ్ పోతురాజు భీమారావులకు అందజేశారు. రామచంద్రపురం నియోజవర్గంలో అనేకమంది వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు తన వ్యక్తిగత నిధులను హెచ్చించి ఆర్థిక సహాయం అందిస్తూ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్నారు. మంత్రి సుభాష్ రాజకీయాల్లో రాకముందే 20 ఏళ్లుగా సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండి ఎంతోమందికి ఆర్థికంగా ఆదుకున్నారు. శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ ద్వారా నిరు పేదలను ఆదుకునేందుకు ఇటీవల మంత్రి సుభాష్ రూ.1 కోటి రూపాయల భారీ విరాళం ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఏలూరు పాత బస్టాండులో చైర్మన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్లు పరిశుభ్రమైన ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించాలని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. ఏలూరులోని ఆర్టీసీ పాత బస్టాం డ్‌ను శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో ఉన్న వివిధ స్టాళ్లను, సైకిల్ స్టాండ్‌లను పరిశీలించారు. వ్యాపారస్తులు అందరూ ఎమ్మార్పీ రేటు ప్రకారమే ప్రయాణికుల దగ్గర వసూలు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు అందిస్తున్న సేవలను డిపో మేనేజర్ వాణిని అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు ఎల్లప్పుడూ మంచినీళ్లు అందుబాటులో ఉండాలని, బస్టాండ్ ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు మరింత పరిశుభ్రంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. జోనల్ చైర్మన్ వెంట ఏలూరు డిపో మేనేజర్ వాణి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీ మురళి,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖరీఫ్‌లో ఆశాజనకంగా వరి దిగుబడి

విశాలాంధ్ర - ఏలూరు : ఏలూరు జిల్లాలో 2004-25 ఖరీఫ్ సీజన్‌కు పంటకోత ప్రయోగములు ముగింపు దశలో ఉన్నట్లు జిల్లా అర్థ గణాంక అధికారి శ్రీదేవి పేర్కొన్నారు. దిగ కూడా ఆశాజనకంగా ఉన్నట్లు తెలియజేసారు. ఇప్పటివరకు జిల్లాలో సరాసరి దిగుబడి ఎకరానికి 32 నుండి 35 బస్తాల వరకు వచినట్లుగా తెలియజేశారు. ఇప్పటి వరకు జిల్లలో మొత్తం 318 యూనిట్లలో 1344 ప్రయోగములు నిర్వహించవలసి వుండగా దాదాపు అన్ని చోట్ల పంటకోత ప్రయోగాలు పూర్తయ్యాయని తెలిపారు. పంట కోత ప్రయోగాల పర్యవేక్షణ నిమిత్తం రాష్ట్ర సంచాలకులు, అర్థ గణాంక శాఖ వారి కార్యాలయం నుండి ఉప సంచాలకులు జె.సౌజన్య ముగ్గురు సహాయ సం చాలకులు- యు.రమేష్ బాబు, రామారావు, ఎస్.భీమరాజు, ఇద్దరు ఉప అధికార్లు ఎస్వై శేషుబాబు, జి.వి. వెంకటేశ్వరరావు, ఇద్దరు సహాయగణాంక అధికార్లు శ్రీనివాస ప్రసాద్, ఎ.వి.ఎస్. నాగబాబులతో కలసి రాష్ట్ర కార్యాలయం నుండి పర్యవేక్షణ నిమిత్తం శనివారం ముదినేపల్లి, మండపల్లి, ఏలూరు, పెదపాడు మండలములలో పంటకోత ప్రయోగముల పర్యవేక్షణ చేశారు. పర్యవేక్షణ ప్రయోగముల ద్వారా దిగుబడి ఆశాజనకంగా ఉన్నట్లు, ఎకరానికి సరాసరి దిగుబడి' 35 బస్తాలు వరకు దిగుబడి నమోదు అయినట్లు రాష్ట్ర అర్థ గణాంక శాఖ ఉప సంచాలకులు కె. సౌజన్య తెలిపారు.

సిబ్బంది మమేకమై పని చేయాలి : డీఎస్పీ

విశాలాంధ్ర - కొవ్వూరు : నేరాలను అదుపు చేయడంలో సర్కిల్ పరిధిలో సిబ్బంది ఒకరితో ఒకరు మమేకమై కలిసి పని చేయాలని కొవ్వూరు డీఎస్పీ దేవ కుమార్ అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం కొవ్వూరు పట్టణ పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ దేవకుమార్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. డీఎస్పీ మాట్లాడుతూ గ్రామ మహిళ సంరక్షక కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ తగిన సమాచారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పీ. విశ్వం పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

ఆదిత్య మెకానికల్ విభాగంలో వర్క్‌షాపు

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "క్యాడ్/కేం/సీఏఈ "అనే అంశం పై వర్క్‌షాపు నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్త రఘు సామ్రాట్ నిద్దర్ ఇండస్ట్రీలో క్యాడ్, కేం, సీఏఈ ఎలా ఉపయోగిస్తారు అనే విషయం పై చాలా చక్కటి ఉదాహరణ తీసుకుని వివరించారు. వాటిపై విద్యార్థులు పలు ప్రశ్నలు అడిగి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం ఆద్యంతం విజ్ఞానదాయకంగా జరిగింది. ఈ కార్యక్రమములో మెకానికల్ విభాగాధి పతి డాక్టర్ ఎస్‌డివివి ఎస్ భీమేశ్వర రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు కలెక్టర్లతో రెవెన్యూ మంత్రి ప్రాంతీయ సదస్సు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రెవెన్యూ విభాగంలో ఆధ్వర్యంలో చేపడుతున్న పౌర సేవలకు చెందిన ప్రగతి పై రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి శ్రీ అనగని సత్య ప్రసాద్ డిసెంబరు 30 న జిల్లా కలెక్టర్ లతో అమరావతిలో ప్రాంతీయ సదస్సులో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. శనివారం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, కలక్టరేట్ పరిపాలన అధికారి ఎమ్. అలీతో రెవెన్యూ అంశాలపై కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సు లని పూర్తి స్థాయిలో విజయవంతం చేయడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు సమక్షంలో ఆయా గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తెలిపారు. నీటి పన్ను, ప్రభుత్వ లే భూముల రక్షణ, ఆక్రమణల క్రమబద్ధీకరణ, ఇంటి స్థలాల స్థితి, గ్రామసభ ఫిర్యాదుల పరిష్కార స్థితి, సర్వే రాయిపై పేర్ల తొలగింపు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు. ఈ క్రమంలో జిల్లా, రెవిన్యూ డివిజన్, మండల స్థాయి పనితీరుపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. గ్రామ రెవెన్యూ సదస్సు లలో వొచ్చిన అర్జీలను తప్పనిసరిగా పిజిఆర్ఎస్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. పి జి ఆర్ ఎస్ ద్వారా ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి, మంత్రుల, రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారుల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అజెండా అంశాలకు సంబంధించి నివేదికలతో క్షేత్ర స్థాయి అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆమేరకు సమన్వయం చేసుకోవాలనీ జిల్లా రెవెన్యూ అధికారిని కలెక్టరు ఆదేశించారు.

వెంకన్న గుడి జనరేటర్‌ను గాలికొదిలేశారు

- రెండురోజుల్లో నిరవధిక ఆందోళన
- మాజీ చైర్మన్ దూడల విరితాదేవి హెచ్చరిక

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి గుడికి దాతలు ఇచ్చిన 12 లక్షలు విలువైన జనరేటర్‌ను 10 నెలలుగా నిర్లక్ష్యంగా గాలికి వదిలేశారని రెండు రోజుల్లో దాన్ని సురక్షితంగా పెట్టకపోతే మూడవరోజున గుడిముందు నిరాహారదీక్ష చేపడతానని గుడిని తమ హయంలో అద్భుతంగా అభివృద్ధిచేసిన మాజీ చైర్మన్ దూడల విరీతాదేవి హెచ్చరించారు. గురువారం ఆమె విలేఖరులతో మాట్లాడారు. గత ఏడాది ఫిబ్రవరి నెలలో తమ విజ్ఞప్తి మేరకు సత్యనారాయణ టెంట్ హౌస్ వారు 12లక్షల విలువైన హై పవర్ జనరేటర్ గుడికి విరాళంగా ఇచ్చారని దానిని ఒక చోట భద్ర పరచకుండా ఆరుబయట వదిలేశారని దీనితో జనరేటర్ ఎండకు ఎండి వానకు తడుస్తూ వుందన్నారు. అధికారులు నిర్లక్ష్యం వల్ల 12 లక్షలు విలువైన జనరేటర్ పాడయిపోయి దాత ఆశయం దెబ్బతింటోందని విరితాదేవి ఆవేదన చెందారు. తాము చైర్మన్‌గా వుండగా ఎన్నో అభివృద్ధి చేస్తే మోకాలాడపెట్టారని అన్నారు. తాను గుడిలో కరెంట్ కష్టాలు లేకుండా చేసేందుకు ఎన్నో కష్టాలు పడి ఏర్పాటు చేయించిన జనరేటర్ గాలికి వదిలేశారని, వివాహాల సమయంలో కరెంట్ లేక ఇబ్బందులు పడుతున్నారని జనరేటర్ వల్ల కరెంట్ కష్టాలు తీరుతాయని విరితా దేవి స్పష్టం చేశారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్లే రూ.12లక్షలు విలువైన జనరేటర్ గాలిలో వుందన్నారు. గుడి బాగు కోరి అధికారులకు 2 రోజులు సమయం ఇస్తున్నానని మూడవ రోజున ఆలయం ముందు బైటాయించి నిరాహార దీక్ష చేసి అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండ గడతనని ఆమె హెచ్చరించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకూ ఆందోళన విరమించనన్నారు.